క్లుప్తంగా

వేదమంత్రోచ్ఛరణతో మార్మోగిన బల్లికురవ



బల్లికురవలో ప్రతిష్ఠలో భాగంగా యాగశాలలో పూజలు

బల్లికురవ: బల్లికురవలో వరసిద్ధి వినాయక స్వామి వాయు ప్రతిష్ఠ, శిఖర కలశ స్థాపనలో భాగంగా మంగళవారం వేదమంత్రోచ్ఛరణతో గ్రామం మార్మోగింది. వేదపండితులు చింతల పాటి హరిసూర్య సుబ్రమణ్య సిద్ధాంతి అన్న వరపు మణికంఠ బృందంచే అగ్ని ప్రతిస్థాపన, మహాగణపతి హోమం, పంచగవ్యాధి వాసం, పంచామృతాధివాసం మహాస్థపన, జలాధివాపసం, సాయంత్రం గ్రామోత్సవం, రాత్రికి పుష్పాధి, ధాన్యధి, శయ్యాదివాసం చేపట్టారు. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రతిష్ఠ, గత్ర న్యాసం, బీజ న్యాసం, వస్త్ర న్యాసం, యంత్రస్థాపన, కుంభాభిషేకం ఆతదుపరి అన్నసంతర్పణ చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లోని భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు.

పల్స్ పోలియోపై సమీక్ష

యద్దనపూడి: మార్చి 3వ తేదీన నిర్వహిస్తున్న పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహర్ష అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పల్స్ పోలియోపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 4650 మంది ఉన్నారన్నారు. వారికి పోలియో చుక్కలు వేసేందుకు 29 కేంద్రాలు ఏర్పాటు చేశామని ఒక మొబైల్ టీమ్ కూడా మండలంలో పర్యటిస్తూ ఉంటుందన్నారు. చిన్నారులకు జలుబు, దగ్గు, జ్వరం ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ప్రసాద్, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, ఏఎన్ఎమ్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

చీరాల టౌన్: పరిపాలన, ప్రజలకు పథకాలను చేరువగా అందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎంపీడీవో శోభారాణి సూచించారు. మంగళవారం మండలంలోని దేవాంగపురి, గాంధీనగర్, సాల్మన్ సెంటర్, కొత్తపాలెం గ్రామ పంచాయతీల్లోని సచివాలయాలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యల అర్జీలు, మొబైల్ యాప్‌డేటా, సచివాలయ ఉద్యోగుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి కేటాయించిన ఉద్యోగుల హాజరు, శాఖల వారీ ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. ఎంపీడీవోతో పాటుగా ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సచివాలయాల అడ్మిన్లు ఉన్నారు.

నేడు సున్నా వడ్డీ రైతు ఖాతాల్లో జమ



సున్నా వడ్డీ జాబితాలను పరిశీలిస్తున్న రైతులు

వేటపాలెం: రైతులకు సంబంధించిన పంట రుణాలపై సున్నా వడ్డీని ప్రభుత్వం బుధవారం వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేస్తుందని ఏఓ ఐ కాశీవిశ్వనాద్ తెలిపారు. కొత్తపేటలోని రైతు భరోసా కేంద్రాల్లో సున్నా వడ్డీ పంట రుణాల జాబితా ను మంగళవారం ప్రచురించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వేటపాలెం మండలానికి సంబంధించిన 2022-23 జాబితాలను సోషల్ ఆడిట్ వెరిఫికేషన్ చేశామన్నారు. రబీ 2021-22 సంబందించి 183 మంది రైతులకు రూ. 3,12,183 లక్షలు, ఖరీఫ్ 2022-23 సంబందించి 48 మంది రైతులకు రూ. 1,13,911 లక్షలు విడుదల చేయనున్నారని తెలిపారు. సున్నా వడ్డీ పంట రుణాలకు సంబందించిన జాబితాలు ప్రతి రైతు భరో కేంద్రాల్లో ప్రదర్శించామని తెలిపారు. రైతులు తమ పేర్లు సరిచూసుకోవాలని తెలిపారు.

వృత్తి నైపుణ్యానికి దీక్ష

- ప్రవేశానికి మార్చి 1న తుది గడువులోపు ఆన్‌లైన్ నమోదు
- మార్చి 20లోపు కోర్సులు పూర్తి
- ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు నిష్ఠ 3.0 కోర్సు
- ఎంఈవోలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లకు నిష్ఠ 4.0 కోర్సు

వేటపాలెం: ఏరంగంలో అయినా ఎవరైనా సరే నిత్య విద్యార్థిలా నేర్చుకోవాల్సి ఉంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవడానికి ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉండాల్సి ఉంటుంది. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుంది. ఉపాధ్యాయులకు వృత్తిపరమైన మెళుకువలను నేర్పేందుకు డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ నాలెడ్జ్ షేరింగ్ (దీక్ష)ను ఎన్‌సీఈఆర్‌టీ అందు బాటులోకి తెచ్చింది. దీక్ష అనేది పాఠశాల విద్యలో జాతీయ వేదికగా చెప్పవచ్చును. జాతీయ విద్యా విధానంలో భాగంగా ఉపాధ్యాయులకు టీచింగ్, లెర్నింగ్ ఈ-కంటెంట్‌ను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. అభివృద్ధి చేసిన ఈ-కంటెంట్‌ను దీక్ష ప్లాట్‌ఫామ్‌లో ఆప్‌లోడ్ చేసి, ఉపాధ్యాయులకు వృత్తిపరమైన నైపుణ్యాలు అందించడానికి కృషి చేస్తున్నారు. దీక్ష ప్లాట్‌ఫామ్‌లో విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా, పాఠ్య పుస్తకాల రూపకల్పన, వీడియోలు, మూల్యాంకణం, ఆడియోలు తదితర కంటెంట్‌తో పాటుగా డిజిటల్ పాఠ్యపుస్తకాలు పొందుపర్చారు. మన రాష్ట్రానికి సంబంధించిన కంటెంట్‌తో పాటు, ఇతర రాష్ట్రాల్లో అమలువుతున్న విద్యాపరమరైన కంటెంట్‌ను కూడా దీక్ష ప్లాట్‌ఫామ్ ద్వారా ఉచితంగా పొందే అవకాశముంది. ఉపాధ్యాయులు వారి బోధన పద్ధతులను మెరుగుపర్చు కునేందుకు, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకు నేందుకు అనేక కోర్సులు, నవీన బోధనా పద్ధలను అందుబాటులో ఉంచారు. నేర్చుకున్న ఈ-కంటెంట్‌ను ఉపాధ్యాయులు బోధన, అభ్యసన పద్ధతులో సముచితంగా అను సంధానించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

దీక్షా యాప్ లోగో

రెండు రకాల కోర్సులు..

దీక్షలో రెండు రకలా కోర్సులను ప్రవేశ పెట్టారు. నిష్ఠ 3.0లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు 1-5 తరగతులు బోధన చేసే ఏ క్యాడర్‌కు చెందిన ఉపాధ్యాయుడైనా ఈ కోర్సులు చేయాల్సి ఉంది. ఈ కోర్సుల్లో 12 రకాల మాడ్యూల్స్ ఉంటాయి. ఈమాడ్యూల్స్‌ను సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పూర్తిచేయాల్సి ఉంటుంది. నిష్ఠ 4.0 ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఎంఈవోలు, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లు (సీఆర్ఎంటీ) కోర్సులు పూర్తి చేయాలి. ఇందులో ఆరు రకాల మాడ్యూల్స్ ఉంటాయి. ఈ ఆరు మాడ్యూల్స్‌ను తప్పనిసరిగా పూర్తిచేయాలి. ప్రతి కోర్సు పూర్తి చేయ గానే ఆ కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్ డౌన్‌లోడ్ అవుతుంది. ఇప్పటికే మూడుసార్లు నిష్ఠ కోర్సులను ఆన్‌లైన్‌లో రన్ చేశారు. ఇప్పుడు చివరి అవకాశంగా నాలుగోసారి ఈ కోర్సులను రీరన్ చేస్తున్నారు. గతంలోనే ఈ కోర్సులు చేసి సర్టిఫికెట్లు పొందిన వారు ఇప్పుడు చేయాల్సిన అవసరం లేదు. నిష్ఠ 3.0, 4.0 సంబంధించి సందేహాలు నివృత్తికి జిల్లా స్థాయిలో కో ఆర్డినేటర్లను కూడా నియమించారు.

మార్చి1లోగా ప్రవేశం పొందాలి..

బోధన అభ్యసనం, మూల్యాంకనంలో దీని వినియోగంపై దీక్ష ప్లాట్‌ఫామ్ ద్వారా ఆన్‌లైన్ శిక్షణను ఉపాధ్యాయులకు ఇస్తున్నారు. మార్చి 1వ తేదీలోగా నిష్ఠ 3.0, 4.0 కోర్సులకు సంబంధించిన ప్రవేశం పొంది కోర్సులు పూర్తి చేయాలి. దీక్ష ప్లాట్ ఫామ్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్‌లో కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుంది. మార్చి 20వ తేదీలోగా ప్రతి ఒక్కరూ వారికి సంబంధించిన మాడ్యూల్స్ పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందాల్సి ఉంటుంది.



దీక్షా యాప్ యూజింగ్ మెథడ్స్

ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికెట్లు జారీ..

నిష్ఠ, 3.0, 4.0 కోర్సులకు సంబంధించిన వారికి లింక్‌ను ఇప్పటికే సంబంధిత అధికారుల ద్వారా పంపించారు. ఆ లింక్ ద్వారా మాడ్యూల్స్‌ను ఆన్‌లైన్‌లో చదివి, నేర్చుకున్న అంశానికి సంబంధించి పరీక్షను రాయల్సి ఉంది. మూడు ప్రయత్నాల లోపల ఈ పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సంబంధిత పరీక్షలో 70 శాతం మార్కులు సాదించిన వారు ఆన్‌లైన్ సర్టిఫికెట్ యాప్ ద్వారా పొందుతారు. ఈ కోర్సులు మార్చి 20 వరకు అందుబాటులో ఉంటాయి. మండల విద్యాశాఖ అధికారులు, ఐసీడీఎస్ పీవోలు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ కార్యక్తలు, సీఆర్ఎంటీలు, ఆన్‌లైన్ శిక్షణ తీసుకోవాల్సి ఉంది.

బోధనా నైపుణ్యం పెరుగుతుంది..

ప్రతి ఉపాధ్యాయుడు దీక్ష ఆన్‌లైన్‌లో శిక్షణ పొందాలి. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ పొందడం ద్వారా బోధనాభ్యసన పద్ధతులను మెరుగుపరచుకునే వీలుంది. అందరూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలి, అంతేకాదు అందులో నైపుణ్యం సాధించాలి.
– పురుషోత్తం, ఎంఈవో, వేటపాలెం



‘మేం సిద్ధం-బూత్ సిద్ధం’లో పాల్గొన్న హనిమిరెడ్డి



పార్టీ నాయకులతో సమన్వయకర్త హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: మంగళగిరిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మేం ‘మేం సిద్ధం-బూత్ సిద్ధం’ కార్యక్రమంలో అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జి, బూత్ కమిటీ చైర్మన్, మండలపార్టీ కన్వీనర్, బాపట్ల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.

నేడు యద్దనపూడిలో వలంటీర్లకు వందనం

యద్దనపూడి: ప్రభుత్వ సంక్షేమ పథకలు లబ్ధిదారులకు అందించటంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ వలంటీర్లను సత్కరించుకునేలా వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమన్వయకర్త యడం బాలాజీ హాజరవుతారన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటారని, 5 గంటలకు నూతన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, జేసీఎస్ కన్వినర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మున్సిపాలిటీకి న్యాయ సలహాలు అందిస్తా



దాచేపల్లి హయగ్రీవాచారి

అద్దంకి: పురపాలక సంఘానికి సంబంధించిన కోర్టు కేసులు వాదించుటకు, అవసరమైన న్యాయ సలహాలు ఇచ్చేందుకు స్టాండింగ్ కౌన్సిల్‌గా దాచేపల్లి హయగ్రీవాచారిని నియమించినట్లు కమిషనర్ మంగళవారం తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితితో గౌరవ వేతనం నెలకు రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

చీరాల మున్సిపల్ కమిషనర్ బదిలీ



మున్సిపల్ కమిషనర్‌ను సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, సిబ్బంది



సింహాచలం

చీరాల: చీరాల మున్సిపల్ కమిషనర్ బీ పార్థసారధి బదిలీ అయ్యారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ నుంచి మంగళవారం ఉత్తర్వులు అందాయి. ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీలలో భాగంగా ఆయన రేపల్లె మున్సిపాలిటీ నుంచి ఇటీవల చీరాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే నెల రోజుల వ్యవధిలోనే ఆయన పాలకొల్లు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సింహాచలం చీరాల మున్సిపల్ కమిషనర్‌గా రానున్నారు. ఈసందర్భంగా మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఆయనకు సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది అందించిన సహాయ సహకారాలు మరువలేనివని ఆయన అన్నారు. అనతి కాలంలోనే అందరి మన్నలు పొందారని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. అలానే మున్సిపల్ కార్యాలయంలో 40 ఏళ్ల పాటు బిల్ కలెక్టర్‌గా సేవలందించి పదవీవిరమణ చేసిన టి.చెన్నయ్యకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, డీఈఈ పి.ఐసయ్య, వార్డు సచివాలయ అడ్మిన్‌లు, సెక్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా సత్యనారాయణ ..

అద్దంకి రూరల్: కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న యం. సత్యనారాయణ బదిలీపై అద్దంకి కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్ వెంకటగిరికి బదిలీ అయ్యారు.

గ్రామాల్లోనే కార్పొరేట్ వైద్యం



ఓపీ నమోదు చేయించుకుంటున్న రోగులు

బల్లికురవ: ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష, 104 క్యాంపుల ద్వారా వైద్యులను గ్రామాలకు పంపుతుందని కార్పొరేట్, గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రణవి, భారతి, మమత అన్నారు. మంగళవారం మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాపు నిర్వహించారు. 308 మందికి వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. పేద ప్రజలకు గ్రామాలకే వచ్చి కార్పొరేట్ వైద్యసేవలు అందించటమే ఈ పథక లక్ష్యమని, శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని వైద్యాధికారులు కోరారు. వైద్య సిబ్బంది, సచివాలయ సెక్రటరీ అనిల్‌కుమార్, ఆశలు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

కారంచేడు: విప్లవ వీరకేసరి, స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకలను కారంచేడులో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓలు ఎంవీ సత్యన్నారయణ, మొలబంటి వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మండలంలోని నందిగుంటపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆజాద్ ధైర్య సాహసాలు కలిగి ఉండేవాడన్నారు. శత్రువుల చేతుల్లో ‘నేనే చావను, నా చావు నాచేతుల్లోనే ఉంటుందని’ మన ఆజాద్ చేసిన శపథం వంటి వివరాలను విద్యార్థులకు వివరించారు. బెనారస్ సత్యాగ్రహోద్యమంలో మొక్కవోని ధైర్యంతో పోరాడి అతిచిన్న వయస్సులోనే విప్లవ వీరుడిగా పేరుగడించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరామకృష్ణప్రసాద్, రమాదేవి, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆజాద్‌కు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందజేత



పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేస్తున్న సీఐ

అద్దంకి రూరల్: అద్దంకిలో ఫోన్‌లు పోగొట్టుకున్న ఇద్దరికి సీఐ పీ. కృష్ణయ్య మంగళవారం రాత్రి ఫోన్లు అందజేశారు. సీఐ వివరాల మేరకు.. అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన మందా తిమోతి, తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన భానుప్రకాష్‌లు 15 రోజుల కిందట అద్దంకిలో ఫోన్‌లు పోవటంతో పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేశారు. సీఐ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాటి పట్టుకుని బాధితులను అప్పగించారు. రికవరీలో సహకరించిన కానిస్టేబుల్ ఉయ్యాల బ్రహ్మయ్యని సీఐ అభినందించారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు చర్యలు

- ఏఈఆర్వో, తహశీల్దార్ నాసరయ్య



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఏఈఆర్వో నాసరయ్య

చీరాల టౌన్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాం.. ఓటరు మార్పులు, చేర్పులు, ఓటరు క్లెయిమ్‌లలో అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీల నేతలు నేరుగా తగిన ఆదారాలతో సంప్రదించవచ్చని చీరాల తహశీల్దార్, అదనపు ఎన్నికల అధికారి కె.నాసయ్య సూచించారు. మంగళవారం చీరాల తహశీల్దార్ కార్యాలయంలో వివిద రాజకీయ పార్టీల నాయకులతో ఏఈఆర్వో సమావేశాన్ని నిర్వహించారు. అదనపు ఎన్నికల అధికారి, చీరాల తహశీల్దార్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం (106)లో ఓటరు రివిజన్‌లో భాగంగా ఓటు నమోదు, మార్పులు, మృతిచెందిన వారి ఓట్లు తొలగింపు, ఓటరు సర్వే బూత్ లెవల్ అధికారులతో నిష్పక్షపాతంగానే చేస్తున్నామన్నారు. ఎవరి ఓట్లు తొలగించడం లేదని, అనర్హులకు ఓటు హక్కు కల్పించడం లేదన్నారు. అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ-రోల్‌లో వచ్చిన అర్జీల విచారణను త్వరగా చేయాలన్నారు. బిచ్చగాళ్లు, అనాథాశ్రమాల్లో ఉండే వారికి ఓటు హక్కు, ఎక్కడ ఉంటే వారికి అనుకూలమైన ప్రాంతంలో ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే వీవీప్యాట్స్, ఈవీఎంలు భద్ర పరిచేందుకు సెయింటాన్స్ ఇంజినీరింగ్ కళాశాలను ఎంపిక చేశామని తెలిపారు. అలానే ఎన్నికల్లో ఓట్లు లెక్కింపుకు బాపట్ల జిల్లా కేంద్రంలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి కౌంటింగ్ కేంద్రంగా ఎంపికచేశారని రాజకీయ పార్టీల నాయకులకు ఏఈఆర్వో వివరించారు. ఈసమావేశంలో డీటీలు సురేష్, ఆదినారాయణ, మహేష్, డి.అర్జున్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, జనసేన, బీఎస్పీ పార్టీల నాయకులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు



పర్చూరులో మాట్లాడుతున్న ఈఆర్ఓ వెంకటేశ్వర్లు



వల్లాపల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న తహశీల్దార్

పర్చూరు (చినగంజాం): రాబోయే ఎన్నికల ఏర్పాటులలో భాగంగా పర్చూరు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని అందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని పర్చూరు నియోజకవర్గ ఈఆర్ఓ కే వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మంగళవారం ఈఆర్ఓ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 21, 2024 తరువాత తుది ఓటరు జాబితా విడుదల అనంతరం వచ్చిన క్లయింలను ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మాత్రమే చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓలు పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య,ఇంకొల్లు తహసీల్దార్ సీహెచ్ ప్రమీల, చినగంజాం తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబులు వైఎస్సార్‌సీపీ నాయకులు లంక శివ, బీజేపీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి..

బల్లికురవ: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి వసతులు కల్పిస్తామని తహశీల్దార్ ఎం సుభద్ర తెలిపారు. మంగళవారం వల్లాపల్లి గ్రామంలోని 114, 115, 116 పోలింగ్ బూత్‌లను ఆమె పరిశీలించి అక్కడి వసతులు తెలుసుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. సెక్రటరీ పీఎఆర్ ఖాన్, సర్వేయర్ చంద్ర, పాఠశాల హెచ్‌యంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు అపూర్వ స్పందన



జాబ్ ఆఫర్ లెటర్ అందుకున్న యువకులతో నాయకులు

- నిరుద్యోగులకు గొప్ప అవకాశం కల్పించిన సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు జాబ్‌మేళాతో అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి గొప్ప అవకాశాన్ని కల్పించారని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పానెం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, పానెం చిన హనిమిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా పానెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను గుర్తించిన హనిమిరెడ్డి ప్రముఖ 22 కంపెనీలు జాబ్ మేళాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఉద్యోగ మేళాకు వచ్చిన నిరుద్యోగులకు వారి అర్హతను బట్టి మంచి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు మంచి ప్రతిభ ఉన్న వారికి ఉద్యోగాన్ని కల్పించటమే కాకుండా వారి కంపెనీల్లో ఉన్నత స్థానాన్ని కల్పిస్తానన్నారు. అర్హతను బట్టి ఏ ఉద్యోగాల్లోనైనా ముందుగా చేరి అనుభవాన్ని సంపాదించాలన్నారు. హనిమిరెడ్డి అన్న అందించిన ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. 950 మంది పాల్గొనగా 187 మందికి వివిధ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక కాగా పానెం శ్రీనివాసరెడ్డి వారికి ఆఫర్ లెటర్‌లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పద్మేష్, అద్దంకి ఎంపీడీవో జీ.వి సత్యానారాయణ, మెప్మా సీఎంఎం ఫణికుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ మాకినేని శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని విద్యార్థికి గాయాలు

చీరాల అర్బన్: అతివేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ విద్యార్థిపై దూసుకెళ్లడంతో కాలు విరిగిన ఘటన మంగళవారం చీరాల మండలం సాయికాలనీలో జరిగింది. సాయికాలనీలో కృష్ణ అనే విద్యార్థి స్కూల్‌కు వెళ్తుడగా అదుపుతప్పి ట్రాక్టర్ అతనిపైకి వెళ్లింది. కిందపడిన అతడి కాలుపై ట్రాక్టర్ చక్రాలు వెళ్లడంతో కాలు విరిగింది. స్థానికులు ట్రాక్టర్‌ను అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఇదే ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

Paper Publication (Substituted service) FORM NO.14 (See regulation 33(2))

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P.No.182 of 2023 in OA No.1203 of 2018
Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Vemula Venkata Narayana & others

To
(CD 1) Sri Vemula Venkata Narayana, S/o.Venkata Ramaiah, resident of Palampalli Village, Cheemakurthy Mandal, Prakasam District
(CD 2) Sri Sri Durga Cold Storage Pvt.Ltd., Rep.by its Managing Partner Mr Bhima Mohana Rao and partners Emani Kotireddy, Kallam Singareddy, and Pandranki Rambabu, situated at Uppugunduru Village, Nagulauppalapadu Mandal, Prakasam District-523186

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/1203/2018 an amount of Rs.14,33,092/- (Rupees Fourteen Lakhs Thirty Three Thousand and Ninty Two Only) along with pendentelite and future interest (@ 10.50% per annum with half yearly rests w.e.f 08/11/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited). .

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 06/02/2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay.
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount

Given under my hand and the seal of the Tribunal, on this date: 26/12/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer